94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

**ముస్లిం సోదరులకు విజ్ఞప్తి**
వక్ఫ్ ఆస్తులు రక్షించుకుందాం.
వక్ఫ్ ఆస్తులపై మీ వద్ద ఉన్న సమాచారాన్ని మాతో షేర్ చేయండి
హుస్సేన్ ఖాన్, అమరావతి
76809 94755
wakfsoldiers@gmail.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless

రిపబ్లిక్ డే శుభాకాంక్షలు
రాజధాని వార్తలు

అమరావతి సంపుటి : 3 సంచిక 18, పేజీలు 4 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక జనవరి సోమవారం 22- ఆదివారం 28, 2018

## గ్రేటర్ విజయవాడకు మిశ్రమ స్పందన

- గన్నవరం, నూజివీడువాసులు సై
- పెనమలూరు, కంకిపాడు వాసులు నై
- నగరకార్పొరేషన్ అప్పులు మాకొద్దు

**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాలను నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపి గ్రేటర్‌గా మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయానికి ఆయా ప్రాంతాల వారు మిశ్రమంగా స్పందిస్తున్నారు. విజయవాడ రూరల్ గన్నవరం,పెనమలూరు కంకిపాడులతో కలిపి మొత్తం 32 గ్రామాలు,గన్నవరం మండల వాసులు, జక్కంపూడి, అంబాపురం, రామవరప్పాడు, పాతపాడు, పీ నైనవరం, కొత్తూరు తాడేపల్లి, పెనమలూరు, ఉప్పులూరులు దీనిని ఆహ్వానిస్తుండగా పెనమలూరు, కానూరు,కంకిపాడు ప్రాంత వాసులు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయాలు ప్రభుత్వ అధికారుల సర్వేలో వెలికివచ్చాయి. పంచాయతీరాజ్ అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో ఈ ప్రతిపాదనను వివరించారు. గన్నవరం, నూజివీడు ప్రాంతాల్లోని 11 గ్రామాలు విలీనానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలుపగా, పెనమలూరు మండల వాసులు మాత్రం వ్యతిరేకిస్తున్నారు. విలీనంతో ఇక్కడి ప్రజలు ఏమాత్రం ప్రయోజనం పొందుతాయని గ్రామసర్పంచులు అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికే విజయవాడ నగరపాలక సంస్థ రూ. 450 కోట్ల అప్పుల్లో ఉందని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక నానా అగచాట్లు పడుతున్నందున గ్రామాలకు ఏ మాత్రం ప్రయోజనం చేకూరకపోగా, ఈ బరువును పంచాయతీలు తలకెత్తుకోవాల్సి ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఒకసారి నగరపాలికలో విలీనమైతే అధికారులపై ఆధారపడవలసి వస్తుందని వారు స్పష్టం చేశారు. విలీనానికి ముందు గ్రామస్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని విజయవాడ డివిజన్ పంచాయతీ అధికారి చంద్రమోహన్ వెల్లడించారు.



## అమరావతిలో ఇన్నర్‌రింగ్ రోడ్డుకు ఓకే...



- 8 వరుసల్లో రహదారి నిర్మాణం
- వ్యయం రూ. 7,624 కోట్లు
- ఈ ఏడాది చివరినాటికే పూర్తి


**రాజధాని ప్రతినిధి- అమరావతి**

అమరావతి రాజధానిలో ముందుగా ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్‌ఆర్) పనులు ప్రారంభం కానున్నాయి. రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) ఇప్పటికే రాజధానిలో ఇన్నర్ ఔటర్ రింగ్ రోడ్డులకు సంబంధించిన ప్రతిపాదనలను ఖరారు చేసింది. ఐఆర్‌ఆర్ పరంగా 8 వరుసల రహదారి నిర్మాణానికి రూ 7,624 కోట్లు, 10 వరుసల రహదారి నిర్మాణానికి రూ. 8,300 కోట్ల వ్యయం కానున్నట్లు అంచనాల్లో పేర్కొంది. అయితే ప్రభుత్వం 8 వరుసల రహదారి వైపే మొగ్గు చూపింది. కలెక్టర్లు సమావేశంలో భాగంగా తొలిరోజుల పట్టణాభివృద్ధిపై సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు పనులను చేపట్టాలని అధికారులను సూచించారు. దీని తర్వాతే ఔటర్ రింగ్ రోడ్డు పనుల ప్రారంభించాలన్నారు. మొత్తం 189 కిలోమీటర్ల పొడవు కలిగిన ఐఆర్‌ఆర్‌లో తొలిదశలో 97.5 కిలోమీటర్లు, రెండో దశలో మిగిలిన మార్గాన్ని పూర్తి చేయాలని సీఆర్‌డీఏ ప్రాదిపాదనలు రూపొందిచింది. సీఎం ఆదేశాల్లో భాగంగా ఐఆర్‌ఆర్ తొలిదశ పనులు త్వరలోనే ప్రారంభించనున్నారు. 8 వరుసల్లో నిర్మించే ఈ రహదారిని ఈ ఏడాది చివరినాటికి పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే రహదారికి ఇరువైపులా పారిశ్రామిక కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలో పేర్కొన్నారు. పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్‌గా నిర్మించనున్న ఈ రహదారి గుంటూరుజిల్లాలో 18 గ్రామాలు, కృష్ణాజిల్లాలో 12 గ్రామాల మీదుగా సాగనుంది. ఇందుకు 16,556 ఎకరాల అవసరం కాగలదని అంచనా వేసారు. ఈ భూమిని స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారి వద్ద నుంచి భూసమీకరణ విధానంలో మిగిలిన భూమిని భూసేకరణ విధానం ద్వారా సేకరించాలని అధికారులు భావిస్తున్నారు. తొలిదశ పనులకు సంబంధించిన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారు. మొదటి భాగంలో హైదరాబాద్-చెన్నై జాతీయ రహదారి మధ్య 34 కిలోమీటర్ల రహదారి మార్గాన్ని 8 వరుసల్లో అభివృద్ధి చేయనున్నారు. రెండో భాగంలో చెన్నై రహదారితోపాటు బైపాస్, హైదరాబాద్ హైవేపై 30 కిల్లోమీటర్ల రహదారిని మెరుగుపరుస్తారు. ఐఆర్‌ఆర్‌లో ప్రధానంగా కృష్ణానదిపై రెండు చోట్ల వారధులను నిర్మంచనున్నారు. కృష్ణాజిల్లాలో కేతనకొండ, కొటికలపైడి దామలూరు, చోడవరం, పెనమలూరు, పోరంకి గంగూరు, ఆత్కూరు, నిడమానూరు, వెదురుపావులూరు, రామచం ద్రాపురం, గుంటూరుజిల్లాలో హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, వడ్లమాను, ఎంద్రాయి, అనంతవరం కర్లపూడి, నెక్కల్లు, తాడికొండ, కంతేరు, కాజ, చినకాకాని, తుమ్మకూరు, పెదవడ్లపూడి, చినవడ్లపూడి, నూతక్కి తదితర గ్రామల్లో భూములను సేకరించాల్సి ఉంటుందని సీఆర్‌డీఏ అధికారులు, తెలిపారు. ఐఆర్‌ఆర్‌లను నిర్మించాల్సి ఉందన్నారు. అలాగే జాతీయ రహదారి బైపాస్‌ను 15 కిలోమీటర్ల పొడవుతో నిర్మించడమే కాకుండా 65వ నెంబరు జాతీయ రహదారిలో 15 కిలోమీటర్ల మార్గాన్ని ఆధునీకంరించనున్నట్లు వివరించారు. కృష్ణానదిపై తూర్పు వంతెలను 2 కి.మీ. పొడవుతో, పశ్చిమ వంతెనను 2.5 కి.మీ. పోడవుతో నిర్మించనున్నారు. ప్రస్తుతం నిర్మించే ఐఆర్‌ఆర్ పరిధిలో సుమారు 19 లక్షల జనాభా ఉండవచ్చున్న అభిప్రాయాన్ని ఒక అధికారి వ్యక్తం చేశారు. అమరావతి రింగ్‌రోడ్ పూర్తయితే ఇటు హైదరాబాద్, అటు చెన్నై ప్రయాణ సమయం చాలా వరకూ తగ్గడం ఖాయమన్నారు.

## హేమంతంలో చేమంతుల చిద్విలాసం



## నేడు దావోస్ పర్యటనకు చంద్రబాబు



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ప్రతి సంవత్సరంలాగే ఈసారి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దావోస్ సదస్సుకు ప్రత్యేక ఆహ్వానం అందిందని ప్రభుత్వ సలహాదారు పకరాల ప్రభాకర్ తెలిపారు. ఈసారి 25న ముఖ్యమైన ద్వైపాక్షిక సమావేశాలు ఉన్నాయన్నారు. గ్లోబల్ సీఈవోలతో ఆయన చర్చిస్తారని, 3 ఎంవోయూలు జరుగుతాయని చెప్పారు. ఫ్రాన్ హెూఫర్-ఏపీఈడీబీ మధ్య ఒక అవగాహన ఒప్పందం, హిటాచీతో మరో ఎంవోయూ, జ్యురిచ్‌తో సిస్టర్ సిటీతో ఒప్పందం ఉంటాయన్నారు. 23న గ్లోబల్ సీఈవోలతో బ్రేక్ ఫాస్టు, ఏపీ-జపాన్ డిన్నర్, ఇండియా లాంజ్‌లో ఏపీ-జపాన్ భోజన సమావేశాల్లో ముఖ్యమంత్రి పాల్గంటారున్నారు. ట్రాన్స్ ఫార్మింగ్ అగ్రికల్చర్, న్యూ అగ్రికల్చర్, టెక్నాలజీస్ ఆఫ్ టుమారో అనే అంశాలపై జరిగే సెషన్స్‌లో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలపారు. వ్యవసాయం-భవిష్యత్తు, ఆహార భద్రత, గ్లోబల్ ఫండ్, ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మాన్యుఫాక్చరింగ్ తదితర అంశాలపై ఈసారి ఫోకస్ పెడుతున్నారు.

**చంద్రబాబుతో కేంద్రమంత్రి సుజనాచౌదరి భేటీ**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితో కేంద్ర మంత్రి సుజనాచౌదరి శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రధానమంత్రితో భేటీ వంటి అంశాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. కాగా... రాష్ట్ర విజ్ఞప్తులపై అదనపు వివరాలను ప్రధానమంత్రి కార్యాలయం కోరింది. దీంతో పీఎంవో అడిగిన వివరాలు, ముఖ్యమైన పెండింగ్ సమస్యలపై వీరు చర్చించారు.



అమరావతికి ఆటోలో వెళుతున్న వివేకానందుడి విగ్రహం. ఈ విగ్రహాన్ని శ్రీరామకృష్ణా హిందూ హైస్కూల్‌లో నెలకొల్పనున్నారు.

## గన్నవరం టు ముంబై

**3 నెలల్లో అంతర్జాతీయ విమాన సర్వీసులు**

**గన్నవరం :** విజయవాడ నుంచి మరో మూడు నెలల్లో దుబాయ్, షార్జా, సాంగపూర్‌లకు అంతర్జాతీయ విమాన సర్వీసులను నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నాట్లు కేంద్ర పౌరవి మానయానశాఖ మంత్రి అశోక్ గజపతిరాజు వెల్లడించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబయికి ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ విమాన సర్వీసును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ముంబయికి ప్రారంభించిన కొత్త సర్వీసుతో విజయవాడ నుంచి ప్రపంచ దేశాలకు అత్యంత తేలికగా వెళ్లేందుకు అనుసంధానం ఏర్పడిందన్నారు. విమానాశ్రయంలో జరుగుతున్న రన్‌వే విస్తరణ పనులు ఈ ఏడాది చివరికి పూర్తవుతాయని, మంత్రి వెల్లడించారు.ం

## 24న వర్సిటీ వీసీలతో గవర్నర్ నర్సింహన్ భేటీ



**విశాఖ :** రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఉపకులపతులతో ఈనెల 24న ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గవర్నర్ నర్సింహన్ భేటీ కానున్నారు. కులపతి హోదాలో తొలిసారిగా ఆయన ఉప కులపతులతో సమావేశం నిర్వహించబోతున్నారు. మూడు నెలలకొకసారి మంత్రి గంటా శ్రీనివాసరావు ఉపకులపతులతో భేటీ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సారి గవర్నర్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశానికి ప్రతి ఉపకులపతి పూర్తి నివేదికతో రావాలని, పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వాలని రాజ్ భవన్ వర్గాలు సూచించాయి.

## 'అమ్మకు వందనం'




**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రమంతటా అమ్మకు వందనం కార్యక్రమం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నెల 22వ అంగన్‌వాడీలు, ప్రైమరీ, జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా జరపాలని ముఖ్యమంత్రి తెలిపారు. విద్యాశాఖ, గ్రామీణ, మున్సిపల్ శాఖల ఆద్వర్యంలో ఈ వేడుకను నిర్వహించాలని అదేశించారు. జరపనున్నారు. మలేషియాలోని ఒక స్కూల్ లో మాతృమూర్తిని పిల్లలు గౌరవించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి స్పందించి ఈ కార్యక్రమ అమలును గతంలో ప్రకటించారు.



# రాజధాని వార్తలు

కలం

## విధి వైపరీత్యం

ఒక్కోసారి పరుగుపందెంలో ఒక రౌండ్ వెనుక ఉన్న వ్యక్తి రెండో రౌండ్‌లో అందర్నీ దాటుకుంటూ అసమాన ప్రతిభాపాటవాలతో ముందుకెళ్లి ఆశ్చర్యపరుస్తాడు.అలాగే ముందుకు దూసుకు వెళ్లి అందరూ గెలుస్తారనుకున్న వ్యక్తి వెనకబడిపోతారు. దీన్నే విధివైపరీత్యం అంటారు. రాజకీయాల్లో కూడా ఇదే పరిస్థితి తలెత్తుతుంది. చంద్రబాబు పరిస్థితికూడా అంతే 15 ఏళ్ల క్రితం దేశరాజకీయాల్లో ఆయన చురుకైన పాత్ర వహించారు. అప్పటి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నేషనల్‌ఫ్రంట్ పేరుతో కాంగ్రేసేతర శక్తులనన్నింటినీ ఏకం చేశారు. ఈ ప్రక్రియలో అలనాటి ఎన్టీఆర్ చరిష్మా , పాత్ర కీలకంగా చెప్పుకోవచ్చు. అయితే ఆయన మరణానంతరం ఈ ప్రక్రియ అకస్మాత్తుగా ఆగిపోయింది. అప్పట్లో జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాను అని నారావారు సెలవిస్తే ఇప్పటివారంతా ఎద్దేవా చేస్తారు కాని ఆయన చెప్పింది మాత్రం ముమ్మాటికీ నిజమే.

వాస్తవం చెప్పుకోవాల్సి వస్తే అప్పట్లో దేశరాజకీయాలపై చంద్రబాబు ఫోకస్ చేసుంటే తప్పకుండా ఆయన మంచి స్థానంలో ఉండేవారు.ఇంకా చెప్పాలంటే ప్రధాని నరేంద్రమోడీ స్థానంలో చంద్రబాబు ఉన్నా ఆశ్చర్యపోనవసరం లేదు. అయితే ఆయన రాష్ట్రరాజకీయాలకే పరిమితమై వెన్నుపోటు రాజకీయాలు జరిపారన్న అపప్రధను బుజాన వేసుకున్నారు. అప్పట్లో నరేంద్రమోడీ ఆంధ్రభవన్‌లో చంద్రబాబును ఒక్కసారి కలవడానికి ఎంతకృషి చేసినా అపాయింట్‌మెంట్ దొరక్క నిరాశపడ్డవిషయం , అలాగే గోధ్రా అల్లర్లలో కూడా చంద్రబాబు అప్పటి ముఖ్యమంత్రి మోడీపై తీవ్రంగా స్పందించిన విషయం అందరికీ తెలిసిందే. అంతటి మహత్తర శక్తి ఉన్న చంద్రబాబు ప్రస్తుతం ఆయన వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వానికి సహాయం చేయాలని పదే పదే కోరడం, ఆదేశించాల్సిన స్థానంలో ఉండాల్సిన వ్యక్తి ఆశించే స్థాయిలో మారడం విధివిచిత్రం కాక మరొకటి ఎలా అవుతుంది. అందుకే అంటారు పెద్దలు పెద్దపెద్ద కలలు కనాలి అని, అంటే నిర్దేశాలు, లక్ష్యాలు పెద్దస్థాయిలో ఉండాలని, వాటి సాధనకోసం నిరంతరం శ్రమించాలని. అయితే ఈ మధ్యకాలంలో తనయుడు లోకేష్ రాజకీయాల్లో చేతికి అంది వచ్చిన తర్వాత తెలుగుదేశంపార్టీని జాతీయ పార్టీగా ప్రకటించారు. అయితే ఇది ఇప్పటి దేశరాజకీయ పరిస్థితులకు ఏమాత్రం తగ్గట్టుగా లేదన్నది సుస్పష్టం.

రెండు రోజుల క్రితం రాజకీయవేత్తగా మారనున్న నటుడు కమల్ హాసన్ మాట్లాడుతూ ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాలన్నీ కలసికట్టుగా ఉంటేనే కేంద్రాన్ని శాసించగలమని సూచించారు. ఈ ప్రతిపాదన ముమ్మాటికీ నిజం ఇప్పటికైనా దక్షిణాది రాష్ట్రాలు కేంద్రాన్ని అర్థించడం కాకుండా హక్కుగా సాధించుకోవాలి. లేదంటే దేశవ్యాప్తంగా బీజేపీయేతర పార్టీలన్నీ ఫ్రంట్‌తో ముందుకు సాగాలి. కమ్యూనిస్టు పార్టీలు ఇందుకు సుముఖంగా ఉన్నాయి. అయితే కాంగ్రెస్‌తో జతకలవాలా లేదా అనే విషయంలోనే తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఏది ఏమైనా ఇదిమాత్రం పదిహేనేళ్లనాటి ఫ్రంట్ ఏర్పాటుకు సమయం ఆసన్నమైందని చెప్పక తప్పదు.

## సుఖోయ్‌లో నిర్మలా సీతారామన్

**జోధ్‌పూర్ :** రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ చరిత్ర సృష్టించారు. ఆమె జీ-సూట్ ధరించి. సుఖోయ్-30ఎంకేఐ యుద్ధ విమానంలో 45నిమిషాలపాటు ప్రయాణించారు. భారత వైమానికదళం పోరాట సామర్థ్యాన్ని సమీక్షించారు. యుద్ధ విమానంలో ప్రయాణించిన తొలి మహిళా రక్షణ మంత్రిగా నిలిచారు. గగన విహారాన్ని విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం నిర్మల మాట్లాడుతూ యుద్ధ విమానంలో ప్రయాణించడం వల్ల తనకు చాలా విషయాలు తెలిశాయని చెప్పారు. రక్షణ సిబ్బంది అన్ని పరిస్థితులలో సన్నద్ధంగా ఉంటారో, ఎంత వేగంగా ప్రతిస్పందిస్తారో తెలుసుకున్నానన్నారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వైమానిక స్థావరం నుంచి ఈ విమానం బయల్దేరింది. దీన్లో రెండు సీట్లు, రెండు ఇంజిన్లు ఉంటాయి. దీన్ని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసిన అణ్వాయుధ సామర్థ్యంగల విమానం. శత్రు దేశ భూభాగంలోకి భీకరంగా చొచ్చుకెళ్లగలిగే సామర్థ్యం దీనికి ఉంది.

## రైల్వే క్లాక్‌రూమ్, లాకర్ల ఫీజు పెంపు!

**న్యూఢిల్లీ :** రైల్వే ప్రయాణికులు లగేజీని భద్రపరచుకునే క్లాక్‌రూములు, లాకర్ల ఫీజులను పెంచేందుకు రైల్వేశాఖ అంగీకరించింది. ఫీజుల్ని పెంచే అధికారాన్ని డివిజినల్ రైల్వే మేనేజర్ల (డీఆర్‌ఎం)కు కట్టబెట్టింది. ఈ సేవల ఆధునీకరణకు త్వరలో బిడ్లు ఆహ్వానించనున్నట్లు రైల్వే ఉన్న తాధికారి ఒకరు తెలిపారు. ఈ కొత్త విధానంలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఫీజుల్ని పెంచే అధికారం డీఆర్‌ఎంలకు ఉంటుంది. లగేజీని గరిష్ఠంగా నెలరోజుల పాటు భద్రపరుస్తామని, కొత్త విధానాన్ని తొలుత 'ఏ' క్లాస్ రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 24 గంటల పాటు వస్తువుల్ని భద్రపరిచేందుకు క్లాక్ రూమ్‌కు రూ. 15 లాకర్‌కు రూ. 20 వసూలు చేస్తున్నారు.

## ఏపీ నుంచి హజ్ యాత్రకు 96 శాతం ఎంపిక

**రాజధాని ప్రతినిధి, హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ నుండి 2018 హజ్‌యాత్రకు దరకాస్తు చేసుకున్న వారిలో 96శాతం మంది ఎంపికయ్యారు.మిగిలిన దరఖాస్తుదారులను కూడా హజ్‌యాత్రకు పంపించేందుకు ప్రభుత్వంముమ్మరు ఏర్పాట్లు చేస్తోంది .ఏపీ స్టేట్ హజ్ కమీటీ ఆధ్వర్యాన విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయంలో హజ్‌యాత్రికుల ఎంపికకు సంబంధించిన డ్రాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మహ్మద్ అహ్మద్ షరీఫ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, హజ్‌కమిటీ ఛైర్మన్ మొమిన్ అహ్మద్ హుస్సేన్ హజ్‌కమీటీ సభ్యులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా నుండి 316 మంది, తూర్పుగోదావరి నుండి 311 మంది, కృష్ణా జిల్లా నుండి 236 మంది, కర్నూలు జిల్లా నుండి 533 మంది, నెల్లూరు జిల్లా నుండి 152, ప్రకారం జిల్లా నుండి 101, శ్రీకాకుళం జిల్లా నుండి ఐదుగురు, పశ్చిమగోదావరి జిల్లా 46 మంది డ్రాతో నిమిత్తం లేకుండా హజ్‌యాత్రకు ఎంపికయ్యారు. 70 ఏళ్లకు పైబడిన యాత్రికులు 107 మంది కూడా డ్రాతో సంబంధం లేకుండా ఎంపికయ్యారు. అనంతరపురం జిల్లా నుండి 368 మంది దరఖాస్తు చేసుకోగా 359 మంది ఎంపికయ్యారు. 29 మంది మిగిలారు. విశాఖ నుండి 129 దరఖాస్తులు చేసుకోగా 70 ఎంపికకాగా 39 మంది మిగిలారు. విజయనగరం జిల్లా నుండి 26 మంది దర్ఖఖాస్తు చేసుకున్న వారిలో ఇంకా 99 మంది మాత్రమే మిగిలివున్నారు. వెయిటింగ్ లిస్టులో ఉన్నవీరిని అదనపు కోటాలో హజ్‌యాత్రకు పంపడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు మోమిన్ అహ్మద్ హుస్సేన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని ఉపసం హరించుకున్నప్పటికీ హజ్‌యాత్రికులపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆయన తెలిపారు. హజ్‌యాత్రికుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతుందే తప్ప తగ్గదన్నారు.

# మహిళలకు బహుమతుల ప్రదానం

**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** సత్యనారాయణపురంలో ఉమెన్ వరల్డ్ ఆర్గనైషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు కటకం చెంచయ్య కళ్యాణమండపం వద్ద జరిగాయి. దీనిలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఉమెన్‌వరర్డ్ ఆర్గనైజేషన్ ఆర్. జి ఫౌండేషన్ స్థాపకులు పి. గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆ సంస్థ 25 ఏళ్లుగా మహిళలకు శిక్షణా కార్యక్రమాలు ఇస్తున్నారన్నారు. ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిషియన్ కోర్సుల్లో 100 మంది మహిళలకు శిక్షణ ఇచ్చిన ఘనత ఒక్క ఉమెన్ వరల్డ్ ఆర్గనైజేషన్‌కే దక్కిందన్నారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన మహిళలకి బహుమతులు ప్రధానం చేశారు. చుక్కల ముగ్గులో1 బహుమతులు





ఉమెన్ వరల్డ్ ఆర్గనైషన్ ఆధ్వర్యంలో మహిళలకు బహుమతులు అందజేస్తున్నడాక్టర్. గౌతమ్‌రెడ్డి

గీతా భవాని మొదటి బహుమతి, టి. నాగలక్ష్మి- 2వ బహుమతి, టి. అన్నపూర్ణ 3 బహుమతి, ఆర్డ్ ముగ్గులో మొదటి బహుమతి ఎన్. సుజాత, 2వ బహుమతి ఆర్. అంజని దేవి 3వ బహుమతి జి. సౌమ్య మూడు కన్సోలేషన్ ప్రైజ్ ఇచ్చారు. ఈ కార్యక్రమాంలో ఉమెన్ వరర్డ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు అవనిగడ్డ సునీత, మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు ఆర్.జి ఫౌండేషన్ నాయకులు టి.వి.యస్.కె. శాస్త్రి, కె. రత్న, ఉమెన్ వరర్డ్ ఆర్గనైజేషన్ నాయకులు వరలక్ష్మి విజయలక్ష్మి, దుర్గ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అరకు అందాలకు హెలీ టూరిజం

**విశాఖపట్నం :** విశాఖలో ప్రవేశపెట్టిన హెలీటూరిజానికి ఆశించిన స్థాయిలో పర్యాటకుల నుంచి స్పందన లేకపోవడంతో ఇకపై అరకు అందాలను తిలకించేందుకు ప్రవేశపెట్టనున్నారు. నగరంలో గత నెల 16న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెలీటూరిజాన్ని ప్రారంభించారు. విశాఖ ఉత్సవ్ సందర్భంగా మొదలైన హెలీ టూరిజం 5 రోజులపాటు బాగానే కొనసాగింది.

నాలుగువందల మంది టూరిస్టులు విశాఖ అందాలను తిలకించారు. మొదట హెలీప్యాడ్‌ను వుడాలో నిర్మించాలని భావించారు. అక్కడ సాధ్యం కాకపోవడంతో తాత్కాలికంగా రుషికొండ తర్వాత పర్యాటకులు హెలీ టూరిజంపై ఆసక్తి చూపలేదు. పది నిమిషాలపాటు నగర అందాలు తిలకించేందుకు రూ. 2,500 చొప్పున వసూలు చేశారు. ఇది ఎక్కువ మొత్తం కావడంతో పర్యాటకులకు పెద్ద మొత్తం కాకపోవడంతో ఆసక్తి చూపుతారని భావించి అరకుకు పెట్టాలని ఆలోచన చేస్తున్నారు. ఈ మేరకు హెలీ టూరిజాన్ని నడుపుతున్న పవన్ హాన్స్ సంస్థతో వుడా ఒప్పందం చేసుకుంది. పది నిమిషాల నుంచి 25 నిమిషాలకు పర్యటన సమయం పెంచేలా ఒప్పించారు. ఈ సంక్రాంతి ట్రైల్ రన్ నిర్వహించనున్నారు. ఇప్పటికే అరకులోని ప్రభుత్వ ఐటీ వద్ద హెలీప్యాడ్ సిద్ధం చేశారు. ఒక పైలెటుతో పాటు అయిదురుగు పాసింజర్లు ప్రయాణించే ఆరు సీట్ల హెలికాప్టర్ కావడంతో సౌకర్యవంతంగా ఉంటుంది. వేసవిలోనూ పర్యాటకులు పోటెత్తుతారు. ఈ దృష్ట్యావుడా అధికారులు పవన్‌హాన్స్ సంస్థతో సంప్రదింపులు జరిపి ఏర్పాట్లు చేస్తారు.

**మెడికల్ ఎమర్జెన్సీకీ వినియోగం**

ఏజేన్సీలో అత్యవసర పరిస్థితుల్లో మెడికల్క ఎమర్జెన్సీకి ఈ హెలికాప్టర్‌ను ఎయిర్ అంబులెన్స్‌లా సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రమాదకర పరిస్థితుల్లో సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులకు తరలించేందుకు వినియోగించనున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఏదైనా విపత్తుల్లో చిక్కుకున్నవారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వినియోగిస్తారు. ఇటీవల సింహాచలం కొండపైకి ట్రెక్కింగ్‌కు వెళ్లిన యువకులు అడవుల్లో చిక్కుకున్నారు. కైలాసపురం నుంచి సింహాచలం వెళుతుండగా ఆరుగురు యువకులు దారితప్పిపోయారు. వీరి కోసం పోలీసులు, నేవీ అధికారులు హెలికాప్టర్ ద్వారా గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఇలాంటి అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## 150 ఏళ్ల తర్వాత మళ్లీ బ్లడ్‌మూన్

**న్యూఢిల్లీ :** 150 ఏళ్ల తర్వాత మళ్లీ బ్లడ్‌మూన్ కనిపించనున్నది. ఈనెల 31న చంద్ర గ్రహణం ఉన్నది. ఈనెలలోనే రెండవసారి అదే రోజున పున్నమి రానున్నది. గ్రహణం మధ్యరాత్రి వేళ ఉంటుందని, చంద్రుడి దిశగా పసిఫిక్ సముద్రం కదులుతుందని శాస్త్ర వేత్తలు తెలిపారు. సెంట్రల్, ఈస్టర్న్ ఏషియాతో పాటు ఇండోనేషియా, న్యూజి లాండ్, ఆస్ట్రేలియా దేశాల్లోనూ గ్రహణం దర్శనమివ్వనున్నది. భారత్‌లోనూ బ్లడ్‌మూన్ కనిపిస్తుందని నిపుణులు తెలిపారు. సుమారు 77 నిమిషాల పాటు గ్రహణం ఉంటుంది. ఆ సమయంలో చంద్రుడిలోని దిగువ భాగం అత్యంత ప్రకాశవంతంగా వెలుగుతుంది. మళ్లీ 2028, డిసెంబరు 31న సంపూర్ణ చంద్ర గ్రహణం చోటుచేసుకోనున్నది. ఆ తర్వాత 2037, జనవరి 31న గ్రాహణం ఉంటుంది. చివరిసారి 1866, మార్చి 31న బ్లడ్‌మూన్ కనిపించింది.

## రాజధాని నిర్మాణంపై విద్యార్థుల అధ్యయనం

**రాజధాని ప్రతినిధి- అమరావతి :** అమరావతి రాజధాని నిర్మాణంపై అధ్యయనం చేసేందుకు బెంగళూరు, ఢిల్లీ విద్యార్థినీ విద్యార్థులు విజయవాడ వచ్చారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ సెటిల్‌మెంట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఢిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియా యూనివర్సిటీ విద్యార్థులు ఈ బృందంలో ఉన్నారు. విజయవాడలోని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కార్యాలయం, అనంతరం వీరు వెలగపూడికి చేరుకొని తాత్కాలిక సచివాలయం, శాసనసభ, మండలి భవనాలను సందర్శించారు. అమరావతి భూ సమీకరణ, ప్రణాళిక ఇతర అంశాలను వీరికి అధికారులు వివరించారు. ప్రపంచస్థాయి కొత్త నగరం నిర్మాణం తీరును తెలుసుకునేందుకు, అధ్యయనం చేసేందుకు వచ్చినట్లు పలువురు విద్యార్థులు తెలిపారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పన, ప్రొసెస్, కన్సల్టెంట్ల బాధ్యతలు, ప్లానింగ్‌లో కొత్త అంశాలను వీరు అడిగి తెలుసుకున్నారు. సీఆర్‌డీఏ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ ఆర్.రామకృష్ణారావు, స్ట్రాటజీ డైరెక్టర్ జేఎస్ఆర్కే శాస్త్రి, సీనియర్ ప్లానింగ్ ఆఫీజర్ జి.నాగేశ్వరరావు విద్యార్థులకు పలు అంశాలను వివరించారు

# స్మారక చిహ్నంగా నిర్మాణ్ హౌస్

**17న ప్రకటించనున్న నెతన్యాహు**

**ముంబై :** 26/11 టెర్రరిస్టు దాడుల సందర్భంగా ముట్టడికి ఉపయోగించిన నిర్మాణ్ హౌస్‌ను ఆ మరణహోమంలో ప్రాణాలను అర్పించిన వారికి అంకితమిస్తూ "స్మారక చిహ్నం"గా మార్పుచేయనున్నారు. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెత్యహు ఈ వారంలో ముంబై పర్యటన సందర్భంగా స్మారక చిహ్నం ఏర్పాటుకు సంబంధించి అధికార ప్రకటన చేయనున్నారు. 2008 నవంబరులో పాకిస్థాన్‌కు చెందిన 10 మంది టెర్రరిస్టులు ఈ ప్రాంతంలో జరిపిన దాడిలో చాబాద్ హౌస్‌గా కూడా ప్రసిద్ధి చెందిన నిర్మాణ హౌస్ డైరెక్టర్లుగా సేవలందించి రబ్బీ గవ్రెల్, రివ్‌కాహోల్ట్జబర్గ్ జటంతో పాటు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. దక్షిణ ముంబైలోని కొలబా ప్రాంతంలో ఉన్న ఐదంతస్థుల ఈ భవనాన్ని చాబాద్-లుబవిచ్ ఉద్యమానికి గుర్తుగా సాంస్కృతిక, ఔట్రీచ్ సెంటర్‌గా ఈ జంట నిర్యహిస్తోంది. ఈ దాడి జరిగినప్పుడు ఆ జంటకు రెండేళ్ల బాలుడు ఉన్నాడు. అప్పుడు భారతీయ ఆయా ఆ బాలుడిని సురక్షితంగా కాపాడింది. ఈ మారణహోమం జరిగిన తరువాత మొదటిసారిగా ఆ బాలుడు ఈ వారంలో నిర్మాణ్ హౌస్‌కి తిరిగి వస్తున్నాడు. దాదాపు తొమ్మిదేళ్లకు పైగా ఈ కుటుంబంతో ఆ బాలు డికి సంబంధాలు తెగిపోయాయి. యూదు సంస్థ చాబాద్ - లుబావిచ్ ఈ స్మారక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు (ఈనెల 17న) సందర్శన సందర్భంగా ఈ వియాన్ని అధికారికంగా ప్రకటిస్తారని నిర్మాణ్ హౌస్ ప్రస్తుత అధినేతగా వ్యవహరిస్తున్న రబ్బీ ఇజ్రాయిల్ కొజోలోవస్కీ తెలిపారు.

## మంచు దుప్పట్లో విశాఖ

**విశాఖపట్నం :** విశాఖ జిల్లా మంచు దుప్పటి పరచుకున్నట్టుగా మారింది. మైదానంచ మన్యం అని తేడా లేకుండా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రత్తలు కనిష్టస్థాయికి చేరిపోతున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగి ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో మంచుకురుస్తునే ఉంటుంది. ఈ తీవ్రత విశాఖ జిల్లాకే పరిమితం కాలేదు. ఉత్తరాంధ్రను సైతం గజగజ లాడిస్తోంది. ప్రధాన నగరాలతో పాటూ గ్రామాల్లో కూడా ఉదయం9 గంటల వరకూ చలి తీవ్రత అధికంగానే ఉంటుంది. మరోపక్క మంచు కూడా ఉదయం 9 గంటల వరకూ కురుస్తుండటంతో ఇళ్ల నుండి బయటకు వచ్చిన ఉద్యోగస్తులు, కూలీలుచ విద్యార్థులు, ప్రయాణికులు, ప్రజలు రహదార్లపై ఎదురుగా వస్తున్న వాహనాలు కనబడకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విశాఖ ఏజెన్సీలో ఈ ఏడాది కనిష్ట ఉష్ణోగ్రతలు రెండుకు చేరుకోగా, మైదానం ప్రాంతంలో 10 డిగ్రీలకు పడిపోయాయి. వారం రోజులుగా చలితీవ్రత మరింత పెరిగింది. జిల్లాలో ఏజెన్సీ ప్రాంతమైన లంబసింగ్ 3600 అడుగుల ఎత్తులో ఉంది. అలాగే ఇక్కడి పరిసర ప్రాంతమైన దల్లాపల్లిలో సైతం అత్యంత శీతలగాలులు ప్రజలను తీవ్రంగా వణికిస్తున్నాయి.

## పాపికొండల్లో పర్యాటకుల సందడి

**వీఆర్‌పురం :** సంక్రాంతి పండుగ సెలవుల్లో పాపికొండల విహారయాత్రకు పర్యాటకులు తరలిరావడడంతో బోట్ పాయింట్ వద్ద సందడి నెలకొంది. వందలాది వాహనాల్లో తరిస్తున్న పర్యటకులు పాపికొండల అందాలు తిలకిస్తూ పరవశించిపోతున్నారు. గోదావరి నదిపై లాంచీల్లో ప్రయాణిస్తూ పెరాంటాలపల్లి గ్రామ వద్ద పురాతన శివాలయంలో శివుడి దర్శనం చేసుకోవడంతో అక్కడ కూడా రద్దీ ఏర్పడింది. అధికారుల ఆదేశాలతో బోటు యాజమాన్యం, నిర్వాహ కులు పర్యాటకుల రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పర్యాటకులు తప్పనిసరిగా లైట్‌జాకెట్ ధరించేలా సూచనలు చేస్తున్నారు.

## రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ కల్పించండి : అబ్దుల్ వహిద్

**ఆనందపేట (గుంటూరు) :** రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ఏపీసీసీ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ గుంటూరు పార్లమెంట్ ఇన్‌చార్జి అబ్దుల్ వహిద్ షేక్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరంలోని ఓ మసీదులో ఇటీవల జరిగిన మౌజాన్ హత్యలో అసలైన నిందితులను అరెస్ట్ చేసి, రాష్ట్రంలో మైనార్టీలకు రక్షణ కల్పించాలని కోరుతూ రాజ్‌భవన్‌లో తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ నూరానీ మసీదు మౌజన్ మహ్మద్ ఫారూఖ్‌ను అతిదారుణంగా హత్య చేశారని, ఈ కేసులో అసలు నిందితులను పట్టుకోవటంలో పోలీసులు విఫలమయ్యారని విమర్శించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీ నాయకులు బేగ్, డి.గాంధీ తదితరులు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## 10 నెలలు.. 9 నోటీసులు

**యోగి సర్కార్ నిర్వాహకమిదే....**

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టి 10నెలలు గడిచింది. బీజేపీ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టాక ఆ రాష్ట్రంలో నేరాలు రోజు రోజుకూ పెరుగు తుండటం ఒక ఎత్తయితే.. మానవహక్కు లు హరించేలా ఎన్‌కౌంటర్లూ పెరుగు తున్నాయి. అనేక నేరాల ఘటనలకు సంబంధించి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) ఈ పది నెలల కాలంలో యోగి సర్కార్‌కు తొమ్మిది నోటీసులను జారీ చేసింది. బూటకపు ఎన్‌కౌంటర్, ఈవ్‌టీజింగ్, గోరఖ్‌పూర్ ఆస్పత్రిలో ఆక్సిజన్ సరఫరా నిలిచిపోయి మృతి చెందిన ఘటనలకు సంబంధించినవి కూడా ఇందులో ఉన్నాయి. ఈ తొమ్మిదింటిలో అత్యధిక నోటీసులు చీఫ్ సెక్రటరీ పేరుతో ప్రభుత్వానికి అందినవే బారాబంకిలో వైద్యుడేలేక వార్డ్‌బాయే ప్రజారోగ్య కేంద్రాన్ని నడుపుతున్న ఘటనకు సంబంధించి ఈ నోటీసులు అందుకున్న వాటిలో తాజాది. ఈసమ్యసలను ప్రభుత్వం విస్మరించరాదని ఉత్తర ప్రదేశ్ చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, సమాజ్‌వాది పార్టీ అధికార ప్రతినిధి జుహీ సింగ్ అన్నారు. 'కింది స్థాయి అధికారులు కొందరిపై సస్పెన్షన్ వేటువేయడం, లేదా దర్యాప్తు కమిషన్‌క్ష ఒక రాజ్యాంగ సంస్థ. మేం దానిని గౌరవిస్తాం కమిషన్ దాని పని అది చేస్తున్నది. ప్రభుత్వం కూడా తన పని తాను చేస్తున్నది మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందా లేదా అనేది దరాప్తులో తేలుతుంది. అదే సమయంలో నేరస్తులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పోలీసులు కూడా మృతిచెందారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ వారిపై కూడా సానుభూతి చూపాలి' అని బీజేపీ అధికార ప్రతినిధి షలాబ్ మని త్రిపాఠి చెప్పారు.

# రైల్వే బెర్తుల కోసం సిఫార్సు లేఖలు

**రాజధాని ప్రతినిధి-అమరావతి :** రైళ్లలో ఎమర్జెన్సీ కోటా (ఈక్యూ)కు విపరీతమైన డిమాండు ఏర్పడింది. వీఐపీలుగా పరిగణించే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అత్యవసర సమయాల్లో ప్రయాణంచేందుకు వివిధ రైళ్లలో ఈక్యూలో భాగంగా కొన్ని బెర్తులను కేటాయిస్తారు. ప్రస్తుతం పండగ సెలవులకు వచ్చి తిరుగు ప్రయాణమయ్యేవారు ఆయా రైళ్లలో వెయిటింగ్ లిస్టులో టికెట్లను బుక్ చేసుకొని ప్రజాప్రతినిధులతో సిఫార్సు లేఖలు రాయించి డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్‌ఎం) కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. ఆయా రైళ్ల రపాధాన్యాన్ని బట్టి ఏసీ, స్లీపర్ ఏసీ చైర్‌కార్, సెకండ్ క్లాస్ సిట్టింగ్‌లో 2 నుంచి 14 వరకూ బెర్తులు, సీట్లను రిజర్వ్‌లో ఉంచుతారు. వీటిని రైలు బయలుదేరడానికి ముందు ప్రాధాన్యత క్రమంలో బెర్తులు, సీట్లను కేటాయిస్తారు. ఇందుకోసం ఒక ప్రత్యేక వ్యవస్థను డీఆర్‌ఎం కార్యాలయాల్లో ఉంది. దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంటూరు. గుంతకల్, నాందేడ్ డివిజన్లలో ఈక్యూ కార్యాలయాలున్నాయి. పండగ సందర్భంగా వారం రోజులుగా సిఫార్సు లేఖలు కుప్పతెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ఉన్న కొద్దిపాటి బెర్తులను ఈక్యూలో ఏవిధంగా కేటాకుంటున్నారు. తెలియక అధికారులు తలలు



పట్టుకుంటున్నారు. ప్రధాన రైళ్లలో ఈ కోటాలో బెర్తుల కేటాయింపు పెద్ద సమస్యగా పరిణమించింది. ముఖ్యంగా విజయవాడ సికింద్రాబాద్, గుంటూరు, గుంతకల్ డివిజన్లపై ఒత్తిడి పెరిగింది. ప్రజాప్రతినిధుల సంబంధీకులు, ప్రభుత్వ, రైవ్వేశాఖల్లోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఈక్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తిరుపతి కేంద్రంగా బయలుదేరే పలురైళ్లలో

**అధికారులపై తీవ్ర ఒత్తిడి**

ఈక్యూబ కోసం గుంతకల్ డివిజన్ అధికారులకు అధికారపార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు మొబైల్ ఫోన్లు సంక్షప్త సందేశాలను పంపించి ఒత్తిడి చేస్తుండడంతో ఉక్కిరిబికికరవుతున్నారు. విజయవాడ, గుంటూరు డివిజన్ల సంగతైతే చెప్పనవరం లేదు. విశాఖ మార్గంలో గోదావరి, గౌతమి, విశాఖ, గరీబ్‌రథ్ ఫలక్‌నామా, ప్రశాంతి హౌరా మెయిల్, కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లు, చెన్నై మార్గంలో చెన్నై మెయిల్, కోరమండల్, తిరుమల, శేషాద్రి, సర్కార్, గ్రాండ్‌ట్రంక్ తమిళనాడు, కేరళ, నవజీవన్, పినాకిని వంటి రైళ్లు, కాజీపేట మార్గంలో మార్గంలో కేరళ, గోదావరి, విశాఖ, తమిళనాడు, గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ తదితర రైళ్లకు ఈక్యూ కోసం పోటాపోటీగా సిఫార్సు లేఖలు వస్తున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ప్యాసింజర్ రైళ్లయిన కాకినాడ-తిరుపతి, విజయవాడ-రాయగడ, విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్, విజయవాడ-హుబ్లీ, మచిలీపట్నం-విశాఖపట్నం ప్యాసిజర్ రైళ్లలో కూడా 2 నుంచి 4 వరకూ స్లీపర్ క్లాస్ బోగాలున్న ప్యాసింజర్ రైళ్లలో ప్రయాణంచేందుకు ఆసక్తి చూపడంతో ఈ రైళ్లలో కూడా ఈక్యూకి డిమాండు ఏర్పడినట్లు అధికారులు చెబుతున్నారు.

## అనుపమ అంటే

# అవినీతికి అక్రమాలకు హడల్



**రాజకీయనాయకులకు పాలక పక్షానికి ఉన్నతాధికారులు జీహుజూర్ అంటూ చేతులు కట్టుకొని, కార్యకర్తల కంటే దిగజారి పనిచేస్తున్న ఈరోజుల్లో అందరు అధికారులు ఒకే విధంగా ఉండరని నిరూపించిన ఐఏఎస్ అధికారి అనుపమ. రాజకీయ ఉక్కుపాదాల కింద అణిగిపోతున్న సామాన్యజనానికి ఆమె ఒక దేవత.**

2017లో కేరళలోని అలప్పుళ జిల్లా మార్తండమ్ చెరువును పరిశీలిస్తున్నారు కలెక్టర్ అనుపమ. ఓ కట్టడం కోసం ఆ చెరువు సగం లెవెల్ చేసి ఉంది. నిర్మాణ పనులు కూడా మొదలయ్యాయి. ఆ చెరువును ఆనుకునే ఇంకోవైపు వరిపొలాలున్నాయి. వాటిలో సగం కూడా లెవెల్ చేసి ఉన్నాయి. 'ఇక్కడేం కడుతున్నారు?' అడిగారు ఆమె తన కింది అధికారులను, అంతుకు వారు 'పార్కింగ్ లాట్ మేమ్' చెప్పారు. 'ఊ' అంటూ దీర్ఘంగా నిట్టూర్చారు కలెక్టర్ వెనక్కి తిరుగుతూ. ఆమె కారులో కూర్చొని అక్కడి నుంచి కదిలాక చెప్పడం మొదలుపెట్టాడు సంబంధింత సబార్డినేట్. 'మేమ్.. ఇందులో మంత్రిగారి హస్తముంది.పతిపక్షాల నుంచి చాలా ఫిర్యాదులు వచ్చినా మేనేజ్ చేసుకోవడమే కాకుండా పైగా నిరూపిస్తే మినిస్టర్‌గిరే కాదు ఎమ్మెల్యేగిరీకీ రాజీనామా చేస్తాను అని సవాల్ చేస్తున్నారు మేడం' ఆ చెరువు కబ్జా ఫైల్‌లోనే తల



పెట్టిన కలెక్టర్ పేజీ తిప్పుతూ 'ఈ కట్టడం లేనప్పటి చెరువు ఫొటోలు ఏమైనా మనకు దొరకొచ్చా?' అడిగారు.'ప్రయత్నించొచ్చు మేమ్' తెలిపాడు. 'అయితే ప్రయత్నం మొదలుపెట్టండి' ఫైల్ మూసేస్తూ చెప్పారు కలెక్టర్ అనుపమ. ప్రయత్నం ఫలించింది. చెరువుకు చెందిన శాటిలైట్ ఫొటోలు వచ్చాయి. అంతుకుముందు చెరువు ఎలా ఉందో ప్రస్తుతం ఎలా ఉందో స్పష్టంగా తెలుస్తోంది వాటి ద్వారా. వాటిని పెట్టి పూర్తి వివరాలతో నివేదిక తయారు చేసి రెవెన్యూశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి సమర్పించారు కలెక్టర్. కేరళ ప్రభుత్వ 'ప్యాడీ అండ్ వెట్‌ల్యాండ్ యాక్ట్' కింద నేరం రుజువైంది. అతను చెప్పినట్టు రాజీనామా చేయలేదు. కాని ఆ జిల్లా కలెక్టర్ ధైర్యసాహసాలు, నిబద్ధత దేశమంతా మారుమోగాయి. ఆమె.. టీవీ అనుపమ. అతను.. కేరళ రవాణాశాఖ మంత్రి థామస్ చాందీ! అనుపమ ఈ యాక్షన్‌తో కేరళ కేబినేట్ వణికిపోయింది. ఆమెను అలప్పుళ జిల్లా కలెక్టర్‌గా ఏరికోరి నియమించింది స్వయానా ముఖ్యమంత్రి పినరయి విజయన్‌నే అయినా నియమనిబంధనలను అతిక్రమిస్తే మంత్రిని కూడా ఉపేక్షించేది లేదని నిరూపించారు ఆమె.

**అనుపమ కుటుంబ నేపథ్యం**

కేరళలోని మలప్పురం జిల్లా 'పొన్నని 'అనుపమ సొంతూరు. తండ్రి కేకే సుబ్రహ్మణ్యన్. సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ 2002లో మరణించాడు. తల్లి రమణి ఎండోమెంట్ శాఖ ఉద్యోగి. అనుపమే పెద్ద కూతురు. తండ్రి చనిపోయేనాటికి అనుపమ టెన్త్‌లో ఉంది.నాన్న పోయిన పుట్టెడు దుఃఖాన్ని కడుపులో దాచుకొని పబ్లిక్ పరీక్షలు రాసింది. స్టేట్‌లో పదమూడవ ర్యాంక్ సంపాదించింది. ఇంటర్‌లో మూడో ర్యాంక్! బిట్స్ పిలానీ గోవా క్యాంపస్‌లో బీటెక్ చేసింది. ఓవైపు ఇంజనీరింగ్ చదువుతూనే సివిల్స్‌కి ప్రిపేరవసాగింది. మొదటి ప్రయత్నంలోనే (2010) ఆల్ ఇండియా నాల్గవ ర్యాంక్‌తో సివిల్స్‌లో విజయం పొందింది.

**ఆహార భద్రత**

ఐఏఎస్‌గా నియామకం పొందిన క్షణాన్నే కర్తవ్య నిర్వహణే ప్రాణం అని ప్రమాణం చేసిన అనుపమ 2015లో ఫుడ్ సేఫ్టీ కమిషనర్‌గా చార్జ్ తీసుకున్నారు . పేరు మోసిన బ్రాండ్లలో అన్నీ కల్తీలు జరుగుతున్నాయని, వాటిలో మితిమీరిన క్రిమిసంహారక మందులు ఉన్నాయన్న ఈ విషయం ఆమె దృష్టికి వచ్చింది. శాంపిల్స్ తెప్పించారు. పరీక్షకు పంపించారు. నిజమని తేలింది. ప్రతి వస్తువు కల్తీనే.

పరిమితికి మించి 300 శాతం పెస్టిసైడ్స్. హతాశు రాలయ్యారు. వెంటనే గోడౌన్స్ మీద దాడులు చేశారు. కేస్ కోర్ట్‌దాకా వెళ్లింది. రుజువులుగా కూరగాయలు, పండ్ల శాంపిల్స్‌ను కోర్టు ముందుంచారు. పెద్ద పెద్ద బ్రాండ్ల మోసాలను కోర్టు ప్రత్యక్ష్యంగా తెలుసుకుంది. డీలర్ల అరెస్ట్‌కు ఆర్డర్ వేసింది. అనుపమ తీసుకున్న స్టెప్ ఇంతటితో ఆగలేదు. పౌరులకు ఒక విజ్ఞాపన చేశారు. ఎవరిళ్లల్లో (వాకిలి, డాబా, బాల్కనీ ఇలా) వాళ్లు, చేలల్లో, చెలకల్లో సేంద్రీయ పద్ధతుల్లో కూరగాయలు పండించమనీ, విత్తనాలను తాము అందిస్తామని.అప్పటిదాకా కల్తీ నిండిన కడుపులను ప్రక్షాళన చేయడానికి ఇది మంచి ఆఫర్ అని కేరళ రాష్ట్రప్రజలూ ఒకొక్కరే నెమ్మదిగా ఇళ్లల్లో ఎంత జాగా ఉంటే అంతలో కూరగాయల పంట వేసుకోవడం మొదలుపెట్టారు. ప్రజల స్పందన రాష్ట్రప్రభుత్వాన్నీ ఆలోచనలో పడేసింది. వాళ్లకు ఏదైనా సహాయం అందించాలనుకుంది. దాంతో ఉచితంగా డ్రిప్ఇరిగేషన్, బయోగ్యాస్ ప్లాంట్ సౌకర్యాలను కల్పించింది. సబ్సిడీలు అందించింది. ఇది ఎంత ప్రభావం చూపిందంటే అప్పటిదాకా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి చేసుకుంటున్న కూరగాయల దిగుమతులను గణనీయంగా తగ్గించుకునేంతగా ఇది ఆరాష్ట్రానికే కాదు ..మనకు కూడా ఉపయోగపడే విషయమే..

## కాలమ్



సంక్రాంతి పండుగకు
అమరులైన కోట్లాది కోడి వీరులకు
అశ్రు నయనాలతో శ్రద్ధాంజలి

---

అందరికి సంస్కారం నేర్పిన చలికి వందనం

*పురుషులు చాల ఒద్దికగా చేతులు కట్టుకుని ఉంటున్నారు.

*స్త్రీలు నిండుగా చెంగు కప్పు కుంటున్నారు.

*అందరూ తొందరగా ఇంటికి వస్తున్నారు,

*వేడిగా తినాలని త్వరగా భోజనాలు చేసేస్తున్నారు.

*రోడ్లపై యువకుల సంచారం కూడా తగ్గించేసారు.

*ఫ్యాన్స్ ,ఏ.సి లు వేయకుండా కరెంట్ ఆదాచేస్తున్నారు.

*అందరికి సంస్కారం నేర్పుతున్న చలికి నమస్కారం.

---

నిన్ను నిన్నుగా ఇష్టపడే వారికి
నీవేమిటో చెప్పవలసిన అవసరం లేదు
నీవంటే ఇష్టంలేని వారికి నీవేమిటో
చెప్పినా అర్థం కాదు

## షాహి జామియా మస్జిద్ ముతవల్లి ఎంఎ అజీమ్ బేగ్ మృతి



**గుంటూరు** : నగరంలోని చారిత్రాత్మక షాహి జామియా మస్జిద్ సీనియర్ ముతవల్లి ఎంఎ అజీమ్‌బేగ్ మృతి చెందారు. తెల్లవారుజామున ఆయన తుది శ్వాసవదిలారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన మృతి పట్ల పలువూరు తమ సంతాపాన్ని తెలిపారు. శాసనమండలి సభ్యులు ఎంఎ షరీఫ్ మాజీ మంత్రి మహమ్మద్ జాని మాజీ ఎమ్మెల్యేలు నంబూరు సుబాని, ఎస్ ఎం జియావుద్దీన్,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ హిదాయత్ తూర్పు టీడీపీ ఇన్‌చార్జీ మద్దాళి గిరిధర్, హాజి షేక్ బాబు, గుంటూరు జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఇన్‌స్పెక్టర్ హైదర్‌బాష రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ అధికారులు ఇతర వక్ఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ముతవల్లిలు అజీమ్‌బేగ్ మృతదేహాన్ని ఘనంగా నివాళు లు అర్పించారు. షాహిజామియా మస్జిద్ ఆవరణలోని శ్మశానవాటికలో ఆయన ఖనన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మతపెద్దలు ప్రముఖులు పాల్గొని ఆయన కుటుంబ సభ్యులకు ఘనంగా నివాళులు అర్పించారు.

### రజనీ రాజకీయ ప్రభావంపై

## ఇండియా టుడే సర్వే.. షాకింగ్ రిజల్ట్

వచ్చే ఎన్నికల్లో తమిళనాడులోని అన్ని స్థానాల నుంచి తన పార్టీ పోటీ చేస్తుందని రజనీకాంత్ ప్రకటించడంతో తమిళ రాజకీయాలు మలుపు తిరిగాయి.

ఇప్పటి వరకు అన్నాడీఎంకే, డీఎంకే మధ్యే తమిళనాడులో ప్రధాన పోటీ నడుస్తోంది. ఇప్పుడు రజనీకాంత్ రాకతో జనం ఎటు తిరుగుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇండియా టుడే-కార్వీ సంస్థతో కలిసి ఒక ఒపీనియన్ పోల్ నిర్వహించారు

రజనీ రాక వల్ల అన్నాడీఎంకేకు ఎక్కువ నష్టం వాటిల్లుతుందని ఈ పోల్ సర్వే చెబుతోంది. రజనీకాంత్‌కు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత సీన్ లేదని సర్వే చెబుతోంది. సర్వేలో పాల్గొన్న వారిలో అన్నాడీఎంకే నుంచి 20 శాతం మంది, డీఎంకే నుంచి 16 శాతం మంది మాత్రమే తాము రజనీకాంత్‌కు ఓటేస్తామని చెప్పారు.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే రజనీకాంత్ పార్టీ 33 సీట్లు గెలిచే అవకాశం ఉందని ఇండియాటుడే- కార్వీ సంయుక్త సర్వే చెబుతోంది. మొత్తం సర్వేలో పాల్గొన్న వారిలో 16 శాతం మంది మాత్రమే రజనీకాంత్ ముఖ్యమంత్రిగా ఉండాలని ఆకాంక్షించారు.

అన్నాడీఎంకేతో కలిసి ఎన్నికలకు వెళ్తేనే రజనీకి మంచిదని 54 శాతం మంది అభిప్రాయపడ్డారు. రాజకీయ శూన్యతను రజనీ భర్తీ చేస్తారా అన్న ప్రశ్నకు మాత్రం 40 శాతం మంది అవును అని 51 శాతం మంది కాదు అని సమాధానం చెప్పారు. 9 శాతం మంది రజనీ ప్రభావాన్ని ఇప్పుడే అంచనా వేయలేమని చెప్పారు.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే డీఎంకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పోల్‌సర్వే చెబుతోంది. డీఎంకేకు 130 స్థానాలు రావచ్చని తేల్చింది. రజనీకాంత్ రాక వల్ల డీఎంకేకు మంచి జరుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## రూ.10 నాణేలు చెల్లుతాయి ఆర్బీఐ పునరుద్ఘాటన

**ముంబై** : ప్రజలు రూ. 10 నాణేల చలామణిలో ఎదుర్కొంటున్న సమస్యలపై భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) స్పందించిన రూ. 10 నాణేల్లో 14డిజైన్లు ఉన్నాయని, ఇవన్నీ చెల్లుబాటవుతాయని స్పష్టంగా ప్రకటించింది. అన్ని రకాల లావాదేవీల్లోనూ వీటిని ఉపయోగిం చుకోవచ్చునని తెలిపింది. కొందరు వర్తకులు రూ. 10 నాణేలను తీసుకునేందుకు అంగీకరి ంచడం లేదన్న వార్తలపై ఆర్బీఐ ఈ ప్రకటన చేసింది. కొన్ని చోట్ల వ్యాపారులు, కొందరు ప్రజలు రూ. 10 నాణేలను వాటి యథార్థత గురించి అనుమానాల వల్ల తిరస్కరిస్తున్నట్లు ఆర్బీఐ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. ప్రభుత్వ టంకశాలలో తయారు చేసిన నాణేలను చలామణిలోకి తెస్తున్నట్లు వివరించింది. వివిధ ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక విలువలను ఇతివృత్తంగా తీసుకుని ఈ నాణేలు డిజైన్లలో రూ.10 నాణేలను తయారు చేసి విడుదల చేసినట్లు పేర్కొంది.


# రాజధాని క్లాసిఫైడ్స్

వాణిజ్య, క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్రదించండి
**9440662699**

## నివాస ప్లాట్లు

**నవులూరు** — రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను. ఫోన్ :9440662699

**రాయపూడి** — రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను. ఫోన్ : 9440662699

**నీరుకొండ** — రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000,2000 గజముల ప్లాట్లు కావలెను. ఫోన్ : 9676844442

### రెంటల్స్

**రాయపూడి** — రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు. ఫోన్ : 9440662699

**రాయపూడి** — రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు. ఫోన్ :9951915347

**విజయవాడ** — విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను. ఫోన్ : 9676844442

**మల్కాపురం** — స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్. ఫోన్ : 90329 58580

### ఇతరములు

**తుళ్ళూరు** — ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్. ఫోన్ 9440307123

**వెలగపూడి** — సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికి సిమెంట్,స్టీలు,పైపులు,పెయింట్‌లు అమ్మబడును. ఫోన్ : 9640811333

**పి.యల్.సి.బి డెవలపర్స్** — అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి. ఫోన్ : 9676844442

**రాయపూడి** — చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును. ఫోన్ : 9908073516

**విజయవాడ** — విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 1 బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కావలెను. ఫోన్ : 9676844442

**రాయపూడి** — రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్. ఫోన్ : 9848442436

**మందడం** — ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్. ఫోన్ : 9553023388

**రాయపూడి** — కాకతీయ ఫుడ్ కోర్ట్. ఫోన్ 9848021898

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు** — రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000,2000 గజముల ప్లాట్లు కావలెను. ఫోన్ : 9440662699

**ఐనవోలు** — రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000,2000 గజముల ప్లాట్లు కావలెను. ఫోన్ : 9676844442

**నీరుకొండ** — రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000,2000 గజముల ప్లాట్లు కావలెను. ఫోన్ : 9676844442

### రెంటల్స్

**విజయవాడ** — విజయవాడలో బస్‌స్టాప్‌కు దగ్గరలో, పార్కింగ్ వసతిగల 2 బెడ్‌రూమ్ ఇల్లు ఆఫీసుకు కావలెను. ఫోన్ : 9440662699

**రాయపూడి** — రాజధాని ప్రాంతం రాయపూడిలో 250 గజముల ఖాళీ స్థలము అద్దెకు కలదు. ఫోన్ : 9440662699

**రాయపూడి** — రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 1 బెడ్‌రూమ్ అద్దెకు కలదు. ఫోన్ :9951915347

**రాయపూడి** — రాజధాని ప్రాంతం రాయపూడి గ్రామంలో కొత్తగా నిర్మించిన భవనం నందు 2 బెడ్‌రూమ్ అద్దెకు కలదు. ఫోన్ :9951915347

### షాప్స్

**తుళ్ళూరు** — రేమాండ్స్‌ట్రైలర్స్. ఫోన్ : 9492470426

**రాయపూడి** — వర్షిత ఫోటోస్టాట్. ఫోన్ : 9985853188

**తుళ్ళూరు** — వైభవ్ డ్రస్సెస్. ఫోన్ : 9848407935

**తుళ్ళూరు** — రాజా గోల్డ్ కవరింగ్. ఫోన్ : 9581500500

**తుళ్ళూరు** — శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్. ఫోన్ :9247171083

**రాయపూడి** — ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్. ఫోన్ : 9603990791

### హస్పటల్స్

**విజయవాడ** — ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ. ఫోన్ : 9177219900

**విజయవాడ** — ఇంధిరారావు మెడికేర్ (సెంటర్). ఫోన్ : 9440421580

**విజయవాడ** — న్యూఫేస్ కీనిక్, డా॥మేహబూబ్. ఫోన్ : 9849122788

**విజయవాడ** — అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి, డా॥ రెహమాన్. ఫోన్: 0866-2475087

**విజయవాడ** — శ్రీమానస సైకియాట్రిక్, డా॥ అయోధ్య ఆర్.కె. ఫోన్:0866-2436647

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు. - మేనేజర్







# మది దోచిన పడవల పోటీలు

సంక్రాంతి వచ్చి వెళ్ళి పోయింది. ఈ సారి కొన్ని తిపి గుర్తులను మిగిల్చి పోయింది. సంక్రాంతికి సహజంగా కోడిపందాలు, ఎడ్ల పందాలు, గొర్రెపోటేళ్ళ పందాలు లాంటివి సర్వ సాధారణం. ఈ ఏడాది దివిసీమలో సరికొత్తగా పడవల పందాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం భారీ నిధులు హెచ్చించి నగదు బహుమతులతో ప్రోత్సహిచి, సంక్రాంతి రోజులైన జనవరి 13,14ల్లో ఈ పోటీలను నాగాయలంకలో నిర్వహిచారు. కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజక వర్గంలోని చిట్ట చివరి గ్రామం నాగాయలంక. సముద్రం ఒడ్డున అక్కడి ప్రజానీకం సముద్రంలోకి సహసంతో వెళ్లి చేపలు పట్టి జీవించటం వారి ప్రధాన వృత్తి. తుఫాన్ సమయాల్లో ప్రమాద భరిత జీవితం గడపటం వారికి అలవాటైపోయింది. నిద్ర లేస్తే వలలు సర్దుకొని సముద్రంలో వేటుకు వెల్లటం మినహా మరో వ్యాపకం అక్కడి ప్రజానీకానికి తెలియదనే చెప్పాలి. అలాంటి మత్స్యకారుల కోసం ప్రత్యేకించి ఏర్పాటు చేసినవే ఈ నాటు పడవ పందాలు. చరిత్రలోనాటుపడవల పందాలు ఎక్కడాచదవలేదు. ఇంజన్ అమర్చిన స్టీమ్ పడవల పోటీలు నిర్వహించటం కేరళ రాష్ట్రంలో గత కొంత కాలంగా కొనసాగుతుంది. నాగాయలంకలో జరిగిన పందాలు కూడా కేరళ ఆకృతిలో డ్రాగన్ పోటీలు నిర్వహించారు. దానితోపాటు ఎద్దుల పోటీలు, కోళ్లపోటీలు కూడా నిర్వహించి సరి కొత్త పోటీలను బాహ్య ప్రపంచానికి పరిచయం చేశారు. నిత్యం సముద్రంలోని వెళ్ళి, జీవితాన్ని ఎక్కువభాగం నావలకే పరిమితం చేసే అభాగ్యులైన మత్స్యకారు యువత ఊహలకు ప్రతి రూపం ఈ పడవల పోటీలు. ఎవరో చేసేది మరలా చేసి సంబరపడదాం.. సంతోషిద్దాం అనే విధానానికి ఇక్కడి యువకులు విరుద్ధంగా కనిపిస్తారు. మన కోసం మనమే ఏదైనా చేసుకుందా అన్న తపన వారిలో కనిపిస్తుంది. వాటి నుంచి పుట్టుకొచ్చిందే ఈ పడవల పోటీలు." పడవనడపటం మన వృత్తి. మన వృత్తిలో నైపుణ్యత పెంచుకోవాటం మన విధి. గత నాలుగేళ్ళగా, ఆ యువకులే పడవల పోటీలు నిర్వహించుకోవటం జరుగుతోంది. రాష్ట్ర సాంస్కృతిక శాఖ పర్యాటక శాఖల దృష్టికి వెళ్ళాయి ఈ పోటీలు. గత ఏడాది సంక్రాంతికి కొద్ది రోజుల ముందు ఈ పోటీలు సంగతి తెలిసి తమ ప్రతినిధులను ఆపోటీలు తిలకించటానికి ప్రభుత్వం నాగాయలంకకు పంపింది. సంస్కృతికి సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతున్న ఆ పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించటానికి ఈ ఏడాది రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖలు నడుంబిగించాయి. అందుకువసరమైన కార్యక్రమం చేపట్టి భారీ ఎత్తున ప్రచారం చేశాయి. ఫలితంగా నెల్లూరు, ప్రకాశం ,గుంటూరు కృష్ణా, ఉభయ గోదవరి జిల్లాల జట్లు ఈ ఏడాది ఈ పడవల పోటీల్లో పాల్గొని, ఆబాలగోపాలాన్ని అలరించాయి. విజేతలు బహుమతులు అందుకొని కేరింతలు కొట్టారు.

మొదటి విభాగం మెద్దుడు పోటీలు భార్యభర్త ఇద్దరే ఈ పోటీలకు



పరిమితం అయినా 28 జాతలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ప్రధమ స్థానంలో నిలిచిన జతకు రూ. 10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జంటకు రూ. 6వేలు తృతీయ స్థానం జంటకు రూ. 3వేలు నగదు పారితోషకం అందించారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి పురుషులకు రూ. 1000, మహిళకు పట్టుచీరలు అందించి, ఘనంగా సత్కరించారు. రెండవ విభాగంలో పోటీలు ఈ విభాగంలో 27 జట్లు పాల్గొన్నాయి. ఈ విభాగంలో ఒక జట్టుకు 9 మంది ఉంటారు. ఒకరు చుక్కాని వద్ద ఇరువైపుల నలుగురేసి తెడ్లతో నావను నెట్టే ప్రయత్నం చేస్తారు. ఈ విభాగంలో మొదటి స్థానం పొందిన జట్టుకు రూ. 25 వేలు ద్వితీయ స్థానంలోని జట్టుకు రూ. 20 వేలు, తృతీయ స్థానం జట్టుకు రూ. 15 వేలు నగదు పారితోషకంతో పాటు ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రూ. 4 వేలు రూపాయలు చొప్పున నగదు అందించారు.

మూడవ విభాగం డ్రాగన్ పోటీలు. ఈ విభాగంలో 30 జట్లు పాల్గొన్నారు. ఒకో జట్టుకు అయిదుగురిని అనుమతిస్తారు.ఒకరు చుక్కాని వద్ద వుంటే మిగిలిన వారు ఇరువైపులా ఉండి పడవను ముందుకు దూసుకెళతానికి దోహద పడతారు. ఈ పోటీల్లో మొదటి స్థానం జట్టుకు రూ. 25 వేలు, రెండస్థానం జట్టుకు రూ. 20వేలు, తృతీయ స్థానం జట్టుకు రూ. 15 వేలు అందజేశారు. ఈ విభాగంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి రూ. 3 వేలు చొప్పున కన్సోలేషన్ బహుమతి అందించారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఈ పోటీలు ప్రారంభించారు.స్థానిక శాసన సభ్యులు, శాసన సభ ఉపసభాపతి మండల బుద్ధ ప్రసాద్ సభకు అధ్యక్షత వహించగా, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమమహేశ్వరావు ముఖ్య అతిధిగా విచ్చేశారు. మత్స్య కారులలో నైపుణ్యత పెంచటానికి ఈ పోటీలు ఉపయోగ పడతాయని పలువురు ప్రశంసించారు. సముద్రతీరంలోని 450 గ్రామలు ప్రజలుకు ఈ పోటీలు కొత్త వరవడిని, మెళకు వలను నేర్పిస్తాయిని పలువురు అభిప్రాయపడ్డారు. అనంతరం నాగాయలంక జలక్రీడలు అభివృద్ధి సంస్థ కర్యాలయంకు శంఖుస్థాపన జరిగింది.

మండల బుద్ధ ప్రసాద్ సూచనల మేరకు ఏర్పాటైన ఈ పోటీలు ముందు ముందు మరింత ప్రాచుర్యం పొందాలని స్థానికులు ఆశిస్తున్నారు.

– దాసరి ఆళ్వార్‌స్వామి

– ఫోటోలు: కృష్ణ ప్రసాద్, నాగాయలంక





# ప్రజాప్రతినిధులదేపై చేయి

- కోర్టు ఆదేశాలు బేఖాతరు
- కత్తికట్టిన కో 'ఢీ'
- నెత్తురోడిన బరులు

**సంక్రాంతి పేరుతో జంతువులు, పక్షుల పట్ల క్రూరంగా ప్రవర్తించడం నేరంగా పరిగణిస్తూ చట్టం 1960 సెక్షన్ 11(1)ఎన్ కోళ్లపందాన్ని సుప్రీంకోర్టు నిషేధిస్తూ తీర్పు వెలువరించింది. మనిషి తన సంతోషంకోసం ఇతర ప్రాణులను హింసపెట్టడం దారుణం.రోజురోజుకు మనిషిలో హింసావాదం ఎక్కువవుతోందని సంక్రాంతికి జరిగిన కోర్టుధిక్కరణే చెబుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా కోడిపందాలను కట్టుదిట్టం చేయాలన్న కోర్టు ఆదేశాలను సంప్రదాయం ముసుగులో ప్రజాప్రతినిధులే ముందుండి బేఖాతరు చేశారు.**



ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేయాలంటే ప్రజాప్రతినిధులు, పరిపాలనా వ్యవస్థ, కోర్టులు మూడు అనుసంధానంతో పనిచేయవలసి ఉంటుంది. అయితే ఎన్నికైన ప్రజాప్రతినిధులు మిగతా రెండు వ్యవస్థలను తమ గుప్పిట్లోకి తెచ్చుకోవడంతో కిందటేడాదికంటే ఈ ఏడాది మరిన్ని కోడి పందాల బరులు వెలసి, పెద్దబజార్–చిన్నబజార్, గుండాట, పేకాట, మట్కా జోరందుకున్నాయి. బైక్ పార్కింగ్‌కు 20, కారు పార్కింగ్‌కు రూ.50 వసూలు చేశారు. అంతేకాదు మద్యం ఏరులై పారింది. పనిలోపని 30 శాతం అధికరేట్లకు అక్కడ సరఫరా చేశారు. ఈ నూతనేడాది అబ్కారీ, ఎక్సైజ్ వారికి ధనరాశులు కురిశాయి. అయితే పేదల ఇళ్లల్లో మాత్రం తాగుడు, గుండాట, కోడిపందాల పేరుతో దారిద్ర్యం తాండవించింది. ఆ కుంటుంబంలోని పిల్లలు తండ్రుల జూదానికి బలై పండగరోజు పస్తులుండాల్సి వచ్చింది. అయితే నాయకులు మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా రాష్ట్రవ్యాప్తంగా బరులను సిద్ధం చేసి అందినకాడికి దోచేశారన్న వార్తలు అందాయి. తూర్పుగోదావరి జిల్లాలోని కాజులూరులో మాత్రం మహిళలు కోడిపందాలను ఆడనీయవద్దంటూ పండగరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఇదివరలో పల్లెటూర్లలో చాటుమాటుగా సాగే ఈ తతంగం ప్రస్తుతం బహిరంగంగా పెద్దల ఆశీస్సులతో జరుగుతుండటం సామాన్యులను కలవర పెడుతోంది. ఇదివరలో ఎవరైనా కోడిపందాల సమాచారం అందిస్తే కానిస్టేబుల్ వెళ్లినా నిర్వాహకులు పారిపోయేవారు అయితే ఈసారి మాత్రం పోలీసు అధికారులకే వారు సవాల్ విసిరారు. ఒక్కోబరిలో సుమారు 4 వేల మంది హాజరయ్యారు. ఎన్నడూ లేని విధంగా విజయవాడ, గుంటూరుల్లో కూడా బరులు ఏర్పరిచారు. కృష్ణాజిల్లాలో మామిడి తోటలు, పొలాలు అన్నీ కోడిపందాల బరులే.. రాష్ట్ర వ్యాప్తంగా మూడురోజుల్లో రూ. 1000 కోట్లు చేతులు మారినట్లు అంచనా వేస్తున్నారు. అధికార పక్షం నేతలంతా కోళ్లపందాలకు తెరలు దించారు. అందుకు వారు 10 శాతం కమిషన్ పుచ్చుకోవడంతో దాదాపు రూ.100 కోట్లు నాయకులు చేబులో వెళ్లాని బోగట్టా. కొన్నిచోట్ల నిర్వాహకులకు పందెంరాయుళ్లకు ఘర్షణలకు తెగించారు.మొదట డింకీ కోడిపందాలతో మొదలైన బరులు ఆపై తీవ్ర రూపం దాల్చాయి.

కోడిపందాల్లో ముందుండే పశ్చిమగోదావరి జిల్లాల్లోని భీమవరం, మురుమళ్లల్లో విజయవాడలోని ఈడుపుగల్లులో మహిళలకోసం ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. అంతేకాదు ఆర్గనైజర్లు వారికి రోజంతా వారికి స్వీట్ కోర్న్, చికెన్‌పకోడా, బిర్యానీ, కూల్ డ్రింగ్స్ అందించారన్నారు. అక్కడ దగ్గర్లోనే అన్ని రకాల తినుబండారాలు ఏర్పాటు చేశారని అయితే రేట్లు ఎక్కువగా ఉన్నాయని రాగిణి అనే యువతి తెలిపింది. ఆమె తన తండ్రితో కలసి ఈ వేడుకకు హాజరైంది. పందాలు జరగకూడదని, వాటికి కత్తులు కట్టరాదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వీటిని బేఖాతరు చేశారు. అంతేకాదు ప్రభుత్వం గ్రామకమిటీలు ఏర్పాటు చేసి కోడిపుంజుల పందాలను అడ్డుకోవాలన్న కోర్టు ఆదేశాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. పండగ దగ్గర పడగానే సెక్షన్ 144 ఎత్తివేశారని ప్రజలు వాపోయారు. అయితే దుస్తులకు పెట్టుకున్న కెమేరాలతో చిత్రీకరించారని కోర్టులో ఇవి హాజరుపరుస్తామని పోలీసులు ప్రకటించినప్పటికీ చివరకు చిన్నా చితకా వ్యక్తులపై తూతూ మంత్రంగా కేసులు నమోదు చేశారు. రాష్ట్ర డీజీపీ డాక్టర్. ఎం మాలకొండయ్య, శాంతిభద్రతల ఐజీ హరీష్‌గుప్తా, హోంశాఖ ముఖ్యకార్యదర్శి ఏఆర్ అనురాధా సచివాలయంలో చినరాజప్పను కలసి 1960 జంతు చట్టం, 1974 గేమింగ్ చట్టాలను అతిక్రమించి కోర్టు ఆదేశాలను అతిక్రమించిన వారిపై నివేదిక అందించడం కొసమెరుపు. పశ్చిమ గోదావరిలో 555 కేసులు నమోదుచేసి 1,915 మందిని, తూర్పుగోదావరి 436 కేసులు 1,681 మంది,రాజమండ్రి అర్బన్ 69 కేసులు 151 మందిని అరెస్టు చేశారు. కృష్ణాజిల్లాలో 382 కేసులు 955 మంది, విశాఖపట్నం 409 కేసులు 456, మంది,విజయవాడలో 36 కేసులు 216 అరెస్టులు, గుంటూరులో 289 కేసులో 354 మంది అరెస్టులు నమోదు చేసి మంత్రికి వివరించగా రాష్ట్రంలో శాంతి భద్రతలు బేషుగ్గా ఉన్నాయని కితాబిచ్చారు.



తూర్పు గోదావరి జిల్లాలోని రాజుపాలెంలో పోటీలు తిలకిస్తున్న ప్రజలు

### ఏరులైపారిన మద్యం

సంక్రాంతి కిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖకు అక్షరాల రూ. 1000 కోట్ల ఆదాయం సమకూరింది. రాష్ట్రంలోని24 మద్యం డిపోల నుంచి ఇప్పటివరకు 20 లక్షల కేసుల ఐఎంఎల్ లిక్కర్, 10 లక్షల బీరు కేసులను మద్యం వ్యాపారులు లిఫ్టింగ్‌చేసుకున్నారు. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 882 కోట్లుగా ఉండగా, దుకాణాల ద్వారా రూ. 1000 కోట్ల పైనే అమ్మకాలు జరిగాయి. ఇవన్నీ రాష్ట్రంలోని 1000కి పైగా కోడిపందాల బరులను ఏర్పాటు చేయగా అక్కడ మద్యం ఏరులైంది. గతేడాది 13 జిల్లాలో రూ. 650కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి.ఈ ఏడాది అధికారికంగానే రూ. 228 కోట్లు అదనంగా ఆదాయం సమకూరింది.


– బోస్

### రైతు నేస్తం కోడిపుంజు

రైతులు నివసించే పల్లెలు నిద్రలేచేదే కోడికూతతో .. రైతంటే కేవలం పొలాలు పండించేవాడే కాదు.పశువులు, కోళ్లతో సాంగత్యం నెరపేవాడుకూడా. సంక్రాంతి కి ధాన్యం అమ్మడై చేతికి డబ్బులు వచ్చాక, కనుమరోజు పశువులకు పూజలు చేసి, కోడి పుంజును బరిలోకి పంపి ఆకోడి పౌరుషంలో తన బలాబలాలను చూసుకుంటాడుతప్ప, బెట్టింగ్, జూదం వ్యాపారాలు చేయలేదు.

## 'పద్మావత్'
# బన్సాలీ నైరాశ్యం

**చేయనితప్పకు శిక్షనుభవిస్తున్నాడు : సుభాష్ ఝా**





బీజేపీ పాలిత రాష్ట్రాలు పద్మావత్ సినిమా విడుదలను అడ్డుకోవడంతో చిత్ర నిర్మాతలు మళ్లీ సుప్రీం కోర్టు తలుపులు తట్టాల్సి వచ్చింది.సినిమా విడుదలను అడ్డుకోకూడదని, ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగించకుండా రాష్ట్రాలే శాంతి భద్రతలను పరిరక్షించుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పును వ్యతిరేకిస్తు దాఖలైన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసినా లోకేంద్రసింగ్ కన్విలాంటి వారు సినిమా విడుదలను అడ్డుకుంటామనే అంటున్నారు.

కోర్టుల తీర్పులను రాజకీయనాయకులు లెక్కచేయడంలేదు. వారి ప్రయోజనాలను బట్టి ప్రత్యేక ఎజెండాను మాత్రమే అమలు చేసుకుంటూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. అందుకు తాజా ఉదాహరణ ఈనెల 25న పద్మావత్ సినిమా విడుదలపై రగడ. కేంద్ర సెన్సార్ బోర్డు, అత్యున్నత న్యాయస్థానం దాని విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా రాజ్‌పుత్‌ల పేరుతో విడుదలకు అడ్డంపెడుతూనే ఉన్నారు.

పద్మావతి వివాదం నేపథ్యంలో ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ మానసిక పరిస్థితి దారుణంగా మారిందని తెలుస్తోంది. పద్మావత్ చిత్రానికి కేంద్ర సెన్సార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా, కొన్ని హిందుత్వ సంస్థలు బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితి కూడా క్షీణించిందని భన్సాలీ మిత్రుడు, జర్నలిస్టు సుభాష్ ఝా తన సన్నిహితులకు వెల్లడించినట్టు సమాచారం. దర్శకుడు భన్సాలీ చేయని నేరానికి శిక్ష అనుభవిస్తున్నాడు. పద్మావతి చిత్రం వివాదంలో కూరుకుపోవడంతో నిద్రహారాలు మానివేశాడు అని ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. భన్సాలీని కొందరు ఓ నేరస్థుడిగా, దేశ ద్రోహి మాదిరిగా చూస్తున్నారు. ఆయన తనకు సంబంధంలేని వివాదంలో కూరుకుపోయాడు. ఆరోగ్యం చేడిపోకుండా ఈ దేశంలో సినిమాలు తీయాలంటే ముందే చట్టాలను చదివేయాలేమో అని సుభాష్ ఝా ఓ కథనంలో పేర్కొన్నారకాని అది నిజం కాదు ఎందుకంటే అతను చట్టవ్యతిరేకంగా సినిమా తీయలేదు. కేవలం ఒక వర్గం రాజకీయ నాయకులు దాన్ని వివాదం చేశారు అంతే అన్నారు. ఈ రాజకీయ వివాదంతో శారీరకంగా, మానసికంగా కుంగిపోయిన బన్సాలీ చుట్టు నెలకొన్న సమస్యల నుంచి బయటపడటానికి విపరీతమైన ధూమపానానికి (చైన్ స్మోకింగ్) అలవాటు పడ్డాడని ఝా తెలిపారు. మానసిక క్షోభ నుంచి బయటపడటానికి గత కొద్దినెలలుగా లతా మంగేష్కర్ పాటలు వినడం, సిగరెట్లు కాల్చడం తప్ప మరో పనిపై ధ్యాసపెట్టడం లేదని కూడా తెలుస్తోంది. భన్సాలీకి కొంత ఉపశమనం కలిగించేందుకు ప్రయత్నించగా, అందుకు ఆయన మీరు కొన్ని రోజులు మాట్లాడకుండా నన్ను ఒంటరిగా వదిలివేయండి. పరిస్థితులు చక్కబడుతాయి అని భన్సాలీ అన్నట్లుగా సుభాష్ ఝా పేర్కొన్నారు.

బెదిరింపులు దేశద్రోహిగా చూడటం ఒక ఎత్తైతే.. ఫోన్ కాల్స్ బెదిరింపులు మరో నరకంగా మారుస్తున్నది. ఫోన్ చేసి మాటలతో వేధించడంతో భన్సాలీ మానసికంగా చెదిరిపోయాడని ఝా తన సన్నిహితులకు చెప్పారట. బన్సాల్ కొద్ది నెలలుగా తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ఛాఫ్ చేశారు. దాంతో ఆయన ల్యాండ్ లైన్ ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ఇంట్లో వృద్ధురాలైన తల్లికి కూడా ఈ బాధ తప్పడం లేదట. అయితే ఈ సమస్యల ప్రభావం తల్లిపై పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని, టెలివిజన్‌లో వచ్చే వివాదాస్పద వార్తలను తన తల్లి చూడకుండా, వినికుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమేకాకుండా, ఇంటి ముందు ధర్నా చేసే వ్యక్తుల ప్రభావం తల్లిపై పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు బోగట్టా. కొన్నాళ్లు వివాదాలను ఒంటరిగానే ఎదుర్కోవాలని అనుకొన్నాడని, ప్రస్తుతం వాటిని పట్టించు కోవడం మానేశాడని, పద్మావతి రిలీజ్ విషయంలో తన అదృష్టం ఎలా ఉంటే అలా అవుతుందనే కర్మసిద్ధాంతంతో దేవుడిపై భారం వేశాడు అని సుభాష్ ఝా వెల్లడించారు.

ఆర్ట్ఆఫ్ లివింగ్ రవిశంకర్ మాట్లాడుతూ ఈ సినిమా చాలా బాగుందని, దీనిపై రగడ అర్థం లేదని వెల్లడించారు

- ఖాన్

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com